


దేవుడి మీద బారంవేస బస్సులో కూర్చున్నాను మద్రాసు– విజయవాడ ఆర్టీసీ బస్సులో డిసెంబర్ చలిరాత్రి వేళ ప్రయాణం చేయట మంటే మాటలా' అంతా బాగున్నప్పుడు నేనూ హేతువాదినే దేవుణ్ని నమ్ముకోవటంకన్న మనిషిని నమ్మడమే ఉత్తమమని గంబీరోపన్యాసం చేయగలను కాని దిక్కుమాలిన ఆఫీసు పనిమీద మద్రాసు మహానగరంలో రోజంతా చెడతిరిగి రాత్రి బోజనానిక్కూడా టైములేక టీతో సరిపెట్టి నడుం విరిగే పరిస్థితిలో ఆర్టీసీ బస్సు సీటులో కూలబడినప్పుడు మానవమాత్రుడెవడైనా నన్ను రక్షించగలడా' దేవుడే నన్నోకంట కనిపెట్టి వుండాలిగాని

అంత అలసటలో నిస్సత్తువలో కూడా నాకీ వింత విషయం చప్పున స్ఫురించింది దేవుడిమీద బారం వేస్తున్నాననుకున్నానేగాని దేవతమీద బారం అని ఎందుకు అనుకోకూడదు దైవ ప్రపంచంలో ఆడా మగా జనసంఖ్య దాదాపు చెరిసగం ఉండాలికదా? ఈ భూప్రపంచంలో ఆపదవచ్చిపడిన దుర్ముహూర్తాల్లో ఆడా మగా తారతమ్యం లేకుండా దేవుడా' రక్షించు' అని ఆక్రోశిస్తారే తప్ప– దేవతా' కాపాడు' అని ప్రాదేయ పడరెందుకు?దీనిబట్టి చూస్తే దైవశక్తి పురుషస్వరూపమే ననుకోవాలా' లేక పురుషాదిక్య సమాజం దైవాన్ని కూడా మగతనంతో ముడిపెడుతోందనుకోవాలా? పాశ్చాత్యుల్లో పురుషాదిక్య వాసనలు తగ్గుముఖం పడుతున్నా వాళ్లూ ఇప్పటికీ ఆపత్కాలంలో ఓగాడ్'అంటూన్నారే -తప్ప ఓగాడెస్– అనడం లేదెందుకు?

బస్సు దూసుకుపోతుండగా నేనీ బావ ప్రపంచంలో చాలాసేపు విహరిస్తూ ఉండిపోయాను నా డొక్కలో ఏదో పశువు కుమ్మినట్లయేసరికి ఉలిక్కిపడ్డాను

నా పక్కసీటులో ఒక మానవజీవి ఉన్న సంగతి నేను అంత వరకూ గుర్తించకపోవడం పొరపాటే పొరపాట్లని ఆలస్యంగా గుర్తించటం పరిపాటి కావటంతో డొక్కలో పోట్లు తగులుతుంటాయి అప్పుడప్పుడూ

నేను ఎప్పటికీ హేతువాదినే చూస్తేగాని దేవుణ్ని నమ్మను లేడా' అని విసుగ్గాపోతాను ఉన్నాడా' అని అనుమానిస్తాను అది వేరే విషయం కాని కొందరు మనుషుల్లో దేవుణ్ని చూశాను అతి కొద్ది మనుషుల్లో– మనుషుల్ని చూశాను చాలామంది మనుషుల్లో జంతువుల్ని చూస్తూనే ఉన్నాను మనుషుల్లో జంతువుల్ని నేను చూసిన తక్షణం గుర్తు పట్టగలను సందేహమేలేదు నా ప్రక్కన కూచున్న యువకుడు ఒక ఎద్దు సందేహంలేదు అసలైన ఎద్దు అయితే కొమ్ములతోనే కుమ్ముతుంది మనిషిగా ఉన్న ఎద్దు మోచేతుల్తోను బుజంతోనూ మోకాలితోనూ కాలితోనూ ఎలాగైనా కుమ్ముతుంది జీన్స్‌పాంట్ తెల్లషర్టు టక్‌చేసి మెడకి మఫ్లరు బిగించి రాత్రివేళ కూడా నల్లకళ్లద్దాలు దరించిన ఈ ఎద్దును ప్రక్క సీటులో బరిఉవలస రావటం నా ఖర్మం విజయవాడదాకా ఈ తోపుడు, కుమ్ముడు జరుగుడు నసుగుడు శాతీస్తూ తట్టుకోవటమంటే ఇక దేవుడేకదా నన్ను రక్షించాలి'

కొద్ది క్షణాల్లోనే ఎద్దు నాతో మాటలు కలిపేశాడు లేకపోతే నేనే అతన్తో మాటకలిపానా? ఎలాగో– ఇద్దరికీ మాటలు కలిశాయి తను బెజవాడదాకా అన్నాడు నేనూ బెజవాడేనని తెలుసుకుని కాస్త ఇబ్బందిగా మొహం ఎట్టాడు అదేమిటా?అనుకుంటూ వుండగానే– ఈ సీట్లు చాలా ఇరుకు అన్నాడు అచన్నమాట సంగతి ఏ నెల్లూరులో అయినా నేను దిగిపోతే హాయిగా రెండు సీట్లలో కునికెయ్యవచ్చని యెదవాలో చన తప్పకదూ?

–అసలీ సీట్లూ అవి సైంటిఫిగ్గా ఎట్టలేదండీ మనవాళ్లు అని మొదలెట్టాడు ఎద్దు మరి కాస్సేపట్లోనే తెలిసిపోయింది– ఇది దేశవాళీ పల్లెటూరి ఎద్దుకాదు ఆదునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని కాచి వడబోసి గొంతులో చిక్కుకున్న నికార్సయిన సైంటిఫిక్ ఎద్దు'

అంత బారీకాయానికి ముప్పయ్యేళ్ళ వయసుకూడా లేకపోవటం ఎంత వింత' ఇంకా ఉద్యోగమూ సద్యోగమూ లేకపోవటం మరీ ఎంత ఇన్నేళ్ళూ చదువులోనూ రిజల్ట్‌లోనూ గడిపేశాడు వచ్చే నెల బొంబాయిలో ఇంటర్వ్యూ ఉందట దానికి గట్టి రెకమెండేషన్ తీసుకుపోవాలని బెజవాడ వెళ్తున్నాడట ఇంటర్వ్యూకి పిలిచిన కంపెనీ బాస్కి తిక్కోస్ట్ ఫ్రెండొకాయిన బెజవాడలో వున్నాట్ట ఆయన్నుంచి రెక్ పట్టుకెళ్తే బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందని ఆశ తనెప్పుడూ సైంటిఫిగ్గా ఆలోచిస్తాడుకదూ' రెకమెండేషన్ లేనిదే ఎవరూ ఉద్యోగాలివ్వరని ఋంటా బజాయించి చెప్పవచ్చునన్నాడు

బస్సు కుదుపులు ఎక్కువయ్యేసరికి మనవాళ్లు బస్సు బాడీల్ని సైంటిఫిక్‌గా నిర్మించటం లేదన్నాడు ముందసలు రోడ్లు సైంటిఫిక్‌గా వెయ్యాలన్నాడు మొత్తానికి నన్ను సైంటిఫిక్‌గా నమిలి మింగేస్తున్నాడు ఎద్దు

ఎద్దు చేత గడ్డిలా కొరికి నమలబడకుండా నెమరు వేయబడకుండా బయటపడే మార్గమేమిటా అని ఋద్రబద్దలు కొట్టుకొని చాతనయినంత సైంటిఫిగ్గాఆలోచించాను

దహించి వేసే ఆకలి నిస్సత్తువగా అణిగి చల్లారి అలసట ఆవరించిన తర్వాత కూడా నిద్ర ఆవరించడమే ఇటువంటి పరిస్థితుల్లో దేవుడిచ్చిన వరం కనీసం నిద్ర అబినయించినా ఎద్దు పోరు తప్పుతుందని నిద్రాముద్ర వేశాను కిటికీ అద్దానికి మోచేయి దన్నుపెట్టి బస్సు కుదుపుల్తో పుర్రె బద్దలై పోకుండా అరచెయ్యి వొత్తుగా తల ఆన్చి ఎలాగో కళ్లు మూసుకున్నాను అంతవరకూ జర్మనీ సైంటిస్టుల అద్భుత విజయాన్ని ఏకరువు పెడుతున్న ఎద్దు నా నిద్రపోజు చూచి స్పీడూ వాల్యూమూ కొంచెం తగ్గించి మీకు నిద్రొస్తున్నట్టుంది అని థీరీ ఆఫ్ కర్వేచర్‌కి ఉపసంహారం చెప్పకుండానే మాటలు ఆపేశాడు

దేవుడు సర్వాంతర్యామి అన్నదెవరోగాని ఎప్పుడో ఒకప్పుడు బస్సుల్లో కూడా ప్రయాణం చేసే ఉంటారు నిద్ర పోజుకే ఎద్దు బారి నుంచి నేను బయటపడడం చాలదన్నట్టు ప్రభువు తన లీలను మరింతగా చూపిస్తూ స్టేజీ మీద కర్టెను వేసేసినట్లు నా మస్తిష్కంలో నిద్ర తెర వేసేసినాడు

కుదుపుతో ఉలికిపడి మేలుకున్నాను బస్సుఆగి వుంది నాతోపాటే నిద్ర నుండి మేలుకున్నారు కాబోలు ఇతర ప్రయాణీకులు కొందరు వొళ్లు విరుచుకుంటూ ఆవులిస్తూ కళ్లు నులుముకుంటూ ఇదేం ఊరు? కాఫీకి ఆపారా? అని ఆరాలు తీస్తున్నారు

నిద్రతో కాస్త బడలిక తీరగా జీవితం మీద కొత్త ఉత్సాహం తెచ్చుకొని కాఫీకి దిగుదామనుకొన్నాన్నేను ప్రక్క సీటు ఎద్దు కూడా అప్పుడే ఆవులిస్తూ కళ్లు నులుముకుని మరి కాఫీ కొట్టు కనపడదేమండి? అని నన్నడిగాడు బాగుంది నేనా బస్సు ఆపింది?

అదే చూశాను నేను కూడా రోడ్డు కవతలగాని ఇవతలగాని కాఫీ కొట్టు లేదు అటువైపు ఒక ఆలయం ఉంది అంతే

అంతలో డ్రైవరు సీటు నుంచి కిందికి దూకేసి తలుపు దబ్బుమని చప్పుడయ్యేలా వేసేసాడు

బవభూతి కాలంలో బస్సులు లేవు డ్రైవర్లు కండక్టర్లు కూడా లేరు అందుకే ఆవుదూడల్ని ఉపమానం తీసుకున్నాడు కవిత్వంలో శబ్దం

వెంటఅర్థం దేనువు వెంట వత్సంలా ఎగడు ఎదన్నాడు ఇప్పుడు ... కండక్టర్ అలాగే వెళ్లిపోయాడు

కాఫీక్కాదండి గుడి కదూ! గుళ్లోకెళ్లారు డ్రైవరూ కండక్టరూ అన్నాడు వెనకనుంచి సమయజ్ఞుడు విషయజ్ఞుడు అయిన ఒక ప్రయాణీకుడు

ఆ మాట చెవిన పడిన కాస్సేపటికి ప్రయాణీక లోకంలో ప్రశ్న పరంపరలు సమాధాన శకలాలు వెలువడ్డాయి

అదేం వూరండి? నాయుడుపేటలా వుందే

కాదండీ సూళ్లూరుపేట మరి అదేం గుడండీ?

అదిగో ఎదో రాసుందిగా ... చెంగాళమ్మ ...

ఓ చెంగాళమ్మ దేవస్థానంటండీ ... ఖమ్మంలో మావాళ్లు చెప్పారు చాలా మహిమలుగల దేవతట



ఎలాగూ ఆ పెరుగా వెళ్లొద్దామేంటి వెళ్లొస్తే పోలా' అంతసేపు ఎస్సు వుంటుందాండ'

ఎందుకుండదు" డ్రైవరే వెళ్లాడుగా లెగండి మరైతే

క్షణాల్లో చాలామంది దిగిపోయారు

నలుగురితో బాటు నారాయణా అని నేనూ దిగిపోయాను ఇదంతా చూస్తున్న ఎద్దు షిట్ అన ఎకపద వ్యాఖ్యానం చేశాడు కాలు పక్కకు వంచి నాకు దారిచ్చేప్పుడు మోకాలితో నా మోకాలిని నలిఎపారేస తన ఎద్దు ముఖాన్ని మరోసారి నిరూపించుకొన్నాడు

చెంగాళమ్మ ఆలయం చాలా విశాలంగా ఏటుగా ఉంది మరుసటి రోజు ఎదయినా తిర్నాల వుందేమోగాని చాలామంది భక్తులు ఆవరణలో కునికిపాట్లు పడుతున్నారు


దేశంలో దేవతల బయోడేటాకు మాత్రం తడుముకున్నే అవసరమే వుండదు ఎస్సు దిగి నాకన్నా వెళ్కడుగు ముందుకు నడుస్తున్న భక్తుల్లో కొందరు అప్పుడే చెంగాళమ్మ ప్రత్యేకతను ప్రశన్తని ఎకరువు పెడుతున్నారు

చాలా మహిమలుగల దేవతట చెంగాళమ్మ వ్యాదులొచ్చినప్పుడు మొక్కుకుంటే ఇట్టే నయమయిపోతుందట ఇక్కడికొచ్చి వో రాత్రి బస చేస్తే బ్రతుకులో దశ మారిపోతుందట కష్టాలు గట్టెక్కుతాయట అమ్మ దర్శనం చేసుకోకుండా దాటిపోతే మాత్రం, జరగాల్సిన పనులు మాత్రం ఎంత గింజుకున్నా జరగనే జరగవట - నయం ఆఫీసు పనిమీద వెళ్లి తిరుగుప్రయాణం చేస్తున్నాను గానీ, నాకు కావలసిన పనులేమీ లేవు - అయినా ఎలాగూ అమ్మవారి దర్శనమయింది. కాబట్టి, నాకిక కొద్ది రోజులపాటు ధీమాగా ఉంటుంది.

శైవభక్తి గురించి భవభూతి ఏమన్నాడో నాకు తెలియదుగాని, డ్రైవర్‌కి కండక్టర్‌కి చెంగాళమ్మ పట్ల అచంచలమయిన విశ్వాసం ఉంది. దేవుళ్ల మాట దేవుడెరుగు. భక్తి వుండబట్టే దేశంలో అంతో ఇంతో పాపభీతి మిగలవుంది

తైల చోదిత షట్చక్ర వాహన వాహన చోదకుడు ప్రయాణ నిర్వాహకుడు కూడా అమ్మవారికి ఎకంగా

# ఇ·వేమన·పద్యాలు




తలపవశముగాదు తత్త్వంబు బ్రహ్మంబు
తెలియలేడు బ్రహ్మదేవుడైన
యిసుక బావి ద్రవ్వ నెవ్వరితరమయా
విశ్వదాభిరామ వినురవేమ

అర్చనే చెయించేశారు

చెంగాళమ్మ ప్రసన్న గంబిర వదనం నాకు కొండంత ఊరట కలిగించింది ప్రయాణ మద్యే దేవీ దర్శన ప్రాప్తిరస్తు అని దేవ పురోహితులెవరో దీవించి వుంటారు గావును పారత కళ్లకదు కొన్న తర్వాత తీర్థం సేవిస్తూండగా నాకు మరో తత్వ విశేషం విదితమయింది మద్రాసులో బస్సెక్కినప్పుడు అనుకొన్నాను కదా దేవుడా! అని పిలుస్తారు గాని దేవతా! అని ఎందుకు ఆక్రోశించరని దీనివెనుక ఒక దేవ రహస్యం ఉందని అనిపించింది పిలిస్తే పలికితే పలుకుతాడు దేవుడు పిలవకనే కరుణిస్తుంది దేవత లక్ష్మీ ప్రసన్నం తనుకోండి సరస్వతీ కటాక్షం

## భారం

తీసుకోండి వాటంతట అవి రావలసిందే రమ్మన్నారావు తమంత వచ్చి బ్రతుకుల్ని వెలిగిస్తాయి ఈ థీరీ ఎంతవరకు ఆమె దయాయోగ్యమని బుర్రగోక్కుంటూ బస్సు వైపు నడిచాను ప్రయాణీక సహచరుడెవరోగాని చెంగాళమ్మే ఇచ్చి పంపినట్లుగా నా చేతిలో చిటికెడు కుంకుమ పెట్టాడు నోసట దిద్దుకుంటూ బస్సెక్కాను

సీటులో వెల్లకిలా చేరగిలబడి అసహనంగా చూస్తున్నాడు ఎద్దు మోకాలితో నా కాలిని మరోసారి కుమ్మితే కుమ్మాడుగాక ఎట్సకేంటు పక్కు

నె ఎటులో కూలబడనిచ్చాడు

వెళ్లారా గుళ్లోకి' అన్నాడు ఎద్దు

వెళ్లానన్నాను ఎమొస్తుందట వెళ్తే? పులిసెడు తీర్థం చిటికెడు కుంకుమ మళ్లీ భక్తి అనేది మనసులో వుండాలని ఉపన్యాసాలు చెప్తారు అందుకే మనమిలా వెనకబడిపోతున్నాం దేంట్లోగాని సైంటిఫిక్ థింకింగ్ అనేదే లేదు ఎదిగాని అనలైజ్ చేసి థింక్ చేయడం మనకి తెలీదు

దొరికి పోయావ్రా బాబూ అనుకొంటున్నా మళ్లీ ఇప్పుడు వెంటనే నిద్రెలా వస్తుంది?

చెంగాళమ్మ ఈసారి ఎలా రక్షిస్తుందో చూడాలనుకుంటూ వుండగానే

ప్రయాణికులు వొక్కొక్కరూ వచ్చి బస్సులో తమ తమ స్థానాలను అలంకరిస్తున్నారు భారీ కాయపు ప్రయాణీక పేఎంటో కాయన గసపోస్తూ బస్సులో కొచ్చేసి పగరుస్తూ సీటులో చతికిలబడాడు

హమ్మయ్య! అన్నాడు హందరూ వెళ్లింం తర్వాత మనం వెళ్లకపోతే యేం బావుంటుంది? హందునా దర్శనం చేసుకోకుండా వెళ్తేఎన్ను కావన్నారు అసలే హాపరేషన్‌కని వెళుతున్నా గదా దర్శనమయిందిగా ఇకపర్లేదు అన్నాడు

డ్రైవర్ బస్సెక్కేశాడు కండకర్ బస్సులో కలయజూసి తలలు లెక్క పెట్టేసాడు ఇక బస్సు కదలబోతుందనగా

నా ప్రక్కనున్న ఎద్దు సీట్లోంచి లేచేశాడు

ఆగండాగండి

అని రంకె వేస్తూ డోర్ దగ్గరికి గెంతి ఇప్పుడే వచ్చేస్తాను అని అరుస్తూ బస్సు దిగిపోయాడు

ఇంతసేపూ కానివ్వక ఏంజేస్తున్నారండి అని నొసలు చిట్లించాడు కండక్టర్ అరె అందుగ్గాదయ్యా అన్నాడు డ్రైవర్ రోడ్డు పైకి చూస్తూ

చర్రున రోడ్డు దాటి పరుగెడుతున్నాడు ఎద్దు గుడి వైపు

ఇంతసేపూ నిద్రపోయాడు గాబోల్సు అన్నాడెవరో ప్రయాణీక పరిశీలకుడు ఆ తర్వాత బస్సులో లఘు వ్యాఖ్యానాలు వెలువడ్డాయి

పోవాలితే దైవ దర్శనం కదా మరీ చెంగాళమ్మా మరొకరా? ఇంతసేపూ వెళ్లడేం మరి కుర్రాడైనా బుద్ధిమంతుళ్లా వున్నాడు వయసులో ఎముంది? భక్తి అనేది మనసులో కదా వుంటుంది?

కొద్ది క్షణాల్లోనే గుడి ద్వారంలో ప్రత్యక్షమయాడు ఎద్దు చరచరా రోడ్డు దాటి వచ్చి వగరుస్తూ బస్సెక్కి సీటులో జేరిపోయాడు అతని నుదుట కుంకుమబొట్టు దగదగమని మెరిసిపోతోంది

బస్సు కదిలింది

సైంటిఫిగ్గా ఆలోచించడ మెలాగో తెలీక తికమక పడుతున్నాన్నేను

ఇంటర్వ్యూ పనిమీద వెళుతున్నాను గదండీ ఎందుకైనా మంచిదని ఎమంటారు? అన్నాడు ఎద్దు

ఎమంటానూ? సైంటిఫిగ్గా ఎమీ అనలేను □